ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 241 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 7 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## అంబేద్కర్ స్ఫూర్తితో
# తెలంగాణ ఏర్పాటు

- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, ..మిగతా 2లో

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా
# కాంగ్రెస్ పాలన

### ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో ..మిగతా 2లో

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో
# సమావేశం కానున్న కేసీఆర్

### 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
### ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

# సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

### కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
### తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం): తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.



## హరీశ్‌రావుతోపాటు
# కవిత నిర్బంధం

**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** ఎమ్మెల్యేలు, నేతల అక్రమల అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హౌస్ అరెస్టు చేశారు. కోకాపేటలోని హరీశ్‌రావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన బయటకి వెళ్లనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళ్లకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక శుక్రవారం ఉదయం నుంచే ఎమ్మెల్సీ కవిత ఇంటికి పోలీసులు చేరుకున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు రాకుండా చూస్తున్నారు. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు.. వారి నివాసాల వద్ద భారీగా మోహరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం
# స్వేచ్ఛను హరిస్తుంది

### ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?
### నామీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహానీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, ..మిగతా 2లో

# అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

### కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
### బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
### తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం): కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు ..మిగతా 2లో

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి...**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి



గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునీకీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి పత్రం అందచేస్తున్న పెద్ద తాళ్ళ కుంట వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## పెద్దతాళ్ల కుంటలో మార్నింగ్ వాకర్స్ కోసం షెడ్డు నిర్మించాలి

బుద్వేల్, డిసెంబరు (ప్రభాత ఉదయం) : హైదర్ గూడ శివానగర్ ను ఆనుకుని ఉన్న పెద్ద తాళకుంటలో మార్నింగ్ వాకర్స్ యోగా చేసుకోవడానికి ఒక షెడ్డు నిర్మాణం చేయాలని కోరుతు శుక్రవారం వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. పెద్దతాళ్ళకుంట లో అసాం ఘిక కార్యకలాపాలు జరుగకుండ ఒక వాచ్మెన్ ను నియమించాలని, లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మె క్కలకు నీళ్లు పోసే వారిని నియమించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తో వెంటనే ఫోన్లో మాట్లాడి పెద్ద తాళ్లకుంటలో మార్నింగ్ వాకర్స్ కోసం కావాల్సిన ఏర్పాట్లను చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో పెద్ద తాళ్లకుంట వాకర్స్ అసోసియేషన్ అద్యక్షుడు ఎం.సత్యనారాయణరెడ్డి, ఉపాద్యక్షులు శ్రీనివాసులు చార్ల, జంగయ్య, ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, సంయుక్త కార్యదర్శులు డి.దుర్గాదాస్, కొండమీది హరినాద్, కోశాధికారి పి.లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



సర్వీస్ రోడ్డు లోకి దూసుకెళ్లిన టస్కర్

## చెట్లలోకి దూసుకెళ్లిన టస్కర్

బుద్వేల్, డిసెంబరు 6 (ప్రభాత ఉదయం): డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ఓ టస్కర్ వాహనం హిమాయత్సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకువెళ్లింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి అపాయం జరుగలేదు. గచ్చిబౌళి నుంచి శం షాబాద్ వైపు వెళుతున్న టస్కర్ వాహనం ఏపీ13ఎక్స్ 9782 డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల శుక్రవారం మధ్యాహ్నం హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుంచి చెట్ల పొదల్లోకి దూసుకువెళ్లింది. సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్ ను గుర్తించి స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

## యూత్ కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా గొట్టె గోపాల క్రిష్ణ యాదవ్



బుద్వేల్, డిసెంబరు6(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజక వర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా శివరాంపల్లి (ఆరాంఘర్) కి చెందిన గొట్టె గోపాలక్రిష్ణ యాదవ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేటట్లు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

**మొదటి పేజీ తరువాయి...**

అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

### ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
### పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
### పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం):** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

**మొదటి పేజీ తరువాయి...**

800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

**మొదటి పేజీ తరువాయి...**

కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.



మాట్లాడుతున్న జె. రుద్ర కుమార్

## ఆశా వర్కర్ల సమస్యల సాధనకోసం ఈ నెల 31న చలో ఇందిరాపార్కు

బుద్వేల్, డిసెంబరు6 (ప్రభాత ఉదయం): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మెనిఫెస్టోలో పెట్టిన విదంగా ఆశావర్కర్లకు నెలకు రూ. 18వేల గౌరవ వేతనం ఇవ్వాలని, మట్టి ఖర్చులు రూ.50వేలు ఇవ్వాలని, ఇన్సురెన్స్ ఇవ్వాలని సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జె.రుద్రకుమార్ డిమాం డ్ చేశారు. శుక్రవారం కాటేదాన్ లోని సీఐటీయు కార్యాలయంలో ఆశావర్కర్ల రంగారెడ్డి జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జె.రుద్రకుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యల సాధన కోసం ఈ నెల 15న నిర్మల్ జిల్లాలో చేపట్టిన జీపు జాత 30వ తేదీన మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కు రావడం జరుగుతుందన్నారు. జిల్లా లో ఉన్న ఆశా వర్కర్లు, కార్మికులందరు జీపు జాత ను విజయమతం చేయాలన్నారు. 31వ తేదీన జీపు జాత ముగింపు సభ ఇందిరా పార్కు వద్ద ఉంటుందని, ఆ సభను కూడా విజయవంతం చేయడానికి ఆశా వర్కర్లందరు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా నాయకులు జె.పెంటయ్య, ఎం.అశోక్, రాధిక, సునంద, భాగ్యలక్ష్మీ, నిర్మల, గీత, మాధవి, బాలమణి, కవిత, సంధ్యారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.



జలమండలి మేనేజర్ కు వినతి పత్రం అందజేస్తున్న భవాని కాలనీ ప్రతినిధులు

## నెలలో రెండు సార్లు ఫిర్యాదు చేసినా నీటి సరఫరా సమస్య అధికారులు పరిష్కరించడం లేదు

**భవాని కాలనీ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్**

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) మంచినీటి సరఫరా సమయపాలన సక్రమంగా లేకపోవడం, ప్రెజర్ రావడంలేదని నెలలో రెండుసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు సమస్య పరిష్కరించడం లేదని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీ(ప్రేమావతి పేట) ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం భవాని కాలనీ ఆల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నెల 15 రోజుల నుంచి మంచినీళ్లు రానందున రెండోసారి వాటర్ వర్క్స్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు.కాలనీ వాసులు గోల్కొండ యాదయ్య , రూపే శుక్ల , మోహన్ , సూర్యనారాయణ రెడ్డి, వెంకట్ రావు , రామకృష్ణ , వాటర్ వర్క్స్ అధికారులను కలిసి వాటర్ ప్రాబ్లం గురించి విన్నవించడం జరిగింది. సమస్య దాదాపు రెండు నెలల నుంచి మంచినీళ్లు సరిగా రావడం లేదు భవాని కాలనీవాసులకు గత నెలలో 28 తేదీ,తిరిగి శుక్రవారం కూడా వాటర్ అధికారులకు విన్నవించారు. రెండు నెలలలో రెండుసార్లు ఫిర్యాదు చేసిన నీటి సరఫరా నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వాపోయారు. కృష్ణా నది నుండి హైదరాబాదుకు వచ్చే దారిలో రాజేంద్రనగర్ ప్రారంభంలో ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సరఫరా లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ఆరోపించారు. నగరానికి నీటి సరఫరా చేసే రెండు రిజర్వాయర్లు హిమాయత్ సాగర్, గండిపేట్ లో రాజేంద్రనగర్ లోనే ఉన్నాయి అయినా రాజేంద్రనగర్ ప్రజలకు నీటి కటకట తప్పట్లేదు అంటే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటి సరఫరాలో అంతరాయం ఉంటుందని భవానీ కాలనీ వాసుల ఆవేదన వ్యక్తం చేశారు. జలమండలి అధికారులు వెంటనే తన సమస్యను పరిష్కరించాలని భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

# రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కరక్కు ఘనంగా నివాళులు



రాజేంద్రనగర్‌లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, దళిత సంఘాల నాయకులు




దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులతో కలసి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన శాసనమండలి చైర్మన్ కె. స్వామీ గౌడ్




డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్‌కు బీజేపీ నాయకులతో కలసి నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి



లక్ష్మీ గూడ వాంబే కాలనీ వద్ద బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు అడికే అర్జున్, బి. గట్టయ్య తదితరులు



రాజేంద్రనగర్ లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టి. ప్రేమ్ గౌడ్



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ , జోగి రవి, పి. మల్లేష్ యాదవ్, కోరని క్రాంతి తదితరులు



ఉడంగడ్డలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి



భవాని కాలనీలోని జాస్మిన్ హైస్కూల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కరస్పాండెంట్ పి. శోభా రాణి, వేము వందనం తదితరులు

బుద్వేల్, డిసెంబరు6 (ప్రఖాత ఉదయం) : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్ ఆద్వర్యం లో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అమర్ హై అంటు నినాదాలు చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ కె.స్వామీగౌడ్, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి.అర్చన జయప్రకాశ్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీకరెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, దళిత సంఘాల నాయకులు పి.జీవన్దేస్, పలుగుచెరువు మహేశ్, కె.ఎస్ దయానంద్, కోరని బాల్ రాజ్, మంత్రి చంద్రశేఖర్, కె.శంకర్ రావు, వంబాల రాజు, గొడుగు సంజీవ, టీఆర్ శ్రీరాములు, మంగలారం శ్రీనివాస్, డాక్టర్ వి.శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, జోగి రవి, కోరని క్రాంతి, జి.బాబురావు, ఎన్.దనుం జయ, ఖాలేద్, పచ్చ శ్రీనివాసులు, పత్యార నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

**వివిధ ప్రాంతాలలో :**

ఉడంగడ్డలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ. సదాలక్ష్మి, బాబుల్ రెడ్డినగర్ లో మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి, కె. హరినాథ్, మాలతి బవానీ కాలనీ జాస్మీన్ హై స్కూల్లో కరస్పాండెంట్ పి.శోభారాణి, వేము వందనం, లక్ష్మీగూడ రాజీవ్ గృ హకల్ప వద్ద సీహెచ్ నర్సింహ్మా, బి.గట్టయ్య, తదితరులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ నిరంతరం కృషి చేస్తోంది

### విద్యుత్ ఉద్యోగుల సంఘం రాజేంద్రనగర్ డివిజన్ 1104 యూనియన్ అధ్యక్షులు ఏ శ్రీహరి రావు



సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం అధ్యక్షులు శ్రీహరి రావు



ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంఘం కార్యదర్శి అజీమ్



సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని రాజేంద్రనగర్ డివిజన్ యూనియన్ అధ్యక్షులు ఏ శ్రీ హరి రావు అన్నారు. గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో యూనియన్ పదవి కాలం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవటానికి ప్రస్తుత కార్యవర్గం, సభ్యులు సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ... యాజమాన్యం ఆదేశాల మేరకు సంస్థ అభ్యున్నతితోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. యాజమాన్యం ఉద్యోగుల చేత పని ఒత్తిడి పనులు చేయిస్తున్నప్పటికీ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సంస్థ లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఉన్నతికి కృషి చేస్తున్నారన్నారు. గత మూడేళ్లలో యూనియన్ ఉద్యోగుల వేతనాలు, పదోన్నతులు, బదిలీలలో న్యాయం జరిగే విధంగా పనిచేశామన్నారు. ఉద్యోగులు తన సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత మూడేళ్లలో యూనియన్ డివిజన్లో ఉద్యోగుల సమస్యలపై పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిందన్నారు. త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలను నిరంతరం పరిష్కరించడానికి పనిచేస్తామని శ్రీహరి రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం కార్యదర్శి అజీమ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, అడిషనల్ సెక్రెటరీ రమణ, రాష్ట్ర యూనియన్ నాయకులు బాబురావు, కంపెనీ యూనియన్ నాయకులు నరేందర్, మల్లేశం, పద్మనాభం, సభ్యులు తాజుద్దీన్, శ్రీశైలం, ఏ మహేష్, పాల్గొన్నారు.



శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు

## డాక్టర్ అంబేద్కర్ కృషి వల్లనే అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు: అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లనే నేడు అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నిండాయని విద్యుత్ శాస్త్రిపురం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నేత యాదయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంతో విద్యావంతులుగా ఎదిగి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , దళిత ఉద్యోగుల సంఘం నేత యాదయ్య మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సమిష్టిగా కలిసి తమ హక్కుల కోసం పోరాడిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం డివిజన్ అధ్యక్షులు కృష్ణ, సెక్రటరీ వెంకటేష్, శ్రీకాంత్, మహేష్, మణిరాం, సంపత్, రాజ్ కుమార్, సీతారాం, కిషన్,తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి గోపీనాథ్ రెడ్డి

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : మాజీ ఐపీఎస్ అధికారి గోపీనాథ్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) రాజేంద్ర నగర్ సర్కిల్లోని బాబుల్ రెడ్డి నగర్ లో బిసి, ఎస్సి ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మాజీ ఐపీఎస్ అధికారి గోపినాథ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నేడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగజీవనరామ్, మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శం ప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, ప్రధాన కార్యదర్శి మాలతి, ప్రియాంక, ఏబ్నేజర్, పి. మాధవి సలహాదారులు జ్ఞానేశ్వర్, నాయకులు గుంటి సురేష్, పి. కృష్ణ, సైషిండే, ప్రసాద్ లు పాల్గొన్నారు.



పోరెడ్డి ధర్మారెడ్డిని పోలీస్ స్టేషన్ తరలిస్తున్న పోలీసులు

## పోరెడ్డి ధర్మారెడ్డి గృహ నిర్బంధం..

రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి ఏడవ గ్యారంటీగా బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్ట్ లు,గృహ నిర్బంధాలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ లకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపేందుకు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు ప్రయత్నించగా ఉప్పర పల్లిలోని ఆయన నివాసంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ కు నివాసులు అర్పించడానికి వెళుతుంటే బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను అక్రమ అరెస్టులు చేయడం తగదన్నారు.దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు.అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు.అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు.దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని పోరెడ్డి ధర్మారెడ్డి పేర్కొన్నారు.



రాజేంద్రనగర్ లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మిత్రులు, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్, ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి ఏడ్లకాడి సూర్యం తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీనియర్ పాత్రికేయులు ఆప్పారెడ్డి గూడెం భీమయ్య

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహ పరినిర్వాన్ దివాస్

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాల యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహ పరినిర్వాన్ దివాస్(వర్ధంతి)ని శుక్రవారం నిర్వహిం చారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అంబేద్కర్ కు నివాళులర్పించారు.




డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య


# రాళ్ల గూడలో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



మాజీ జెడ్ పి టి సి నీరటి తన్విరాజ్ దంపతులను సన్మానిస్తున్న బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు



భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న స్వామీజీ

### విద్యారణ్య భారతి స్వామి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు

### పూజల్లో పాల్గొన్న వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు

శంషాబాద్,డిసెంబర్ 6( ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని రాళ్లగూడలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ , విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు . విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాళ్లగూడలో నిర్వాహకులు బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ బండి శ్రీధర్ యాదవ్ నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,టిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి, బిజెపి నాయకులు బుక్క వేణుగోపాల్, మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , చల్ల నరసింహారెడ్డి , మెట్టు సాయికుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ , మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మున్సిపల్ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్,సంజయ్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్ ,దీపా మల్లేష్,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,బండి శ్రీధర్ యాదవ్,మోహన్ రెడ్డి, వెంకటేష్ , విజయలక్ష్మి. దయానంద్,మేకల వెంకటేష్, మక్కురి శ్రీకాంత్ యాదవ్,పిల్లోన గ్రోయిల రవి యాదవ్, ప్రదీప్ యాదవ్ ,శ్రీశైలం యాదవ్,చదువుల రామస్వామి, ప్రవీణ్ గౌడ్,సతీష్ యాదవ్, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## ధరూర్ మండలంలో నూతన పీహెచ్ సి ఏర్పాటు చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పీహెచ్ సి ని ఏర్పాటు చేయాలని సిపిఎం మండల నాయకులు మోష డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధరూర్ మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరూర్ మండలంలో ప్రస్తుతం సుమారు 70 వేల జనాభా ఉందని పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పీహెచ్ సీ ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్నారని అన్నారు. అందుబాటులో ప్రభుత్వ వైద్యశాలలు లేకపోవడం వల్ల ప్రజలు, ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లి తమ ఆదాయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పేర్ గ్రామంలో మూసివేసిన నేచురోపతి ఆసుపత్రిని పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆసుపత్రికి ల్యాబ్ టెక్నీషియన్ ను నైట్ వాచ్ మెన్ ను నియమించాలని ప్రహరీ గోడకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. అన్ని పల్లె దావాకానాలలో రోగుల సంఖ్యకు అనుగుణంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, పెండింగ్లో ఉన్న కరెంటు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్యం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పోయి ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేకల నరసింహులు, ఉప్పేర్ అంజి, గోవిందు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకర్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సంతోష్

## యువతకు ఉపాధి కల్పించే దిశగా బ్యాంకర్లు రుణాలు అందించాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం)నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డి సి సి బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగారావులతో కలిసి బ్యాంకర్లతో రుణాల మంజూరుపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 21న వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకు రుణాలను అందజేయనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా గద్వాల జిల్లా నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, పిఎం ఈజీపి, పీఎం విశ్వకర్మ, పీఎం స్వానిధి, ఎస్ఎంఈ పథకాల ద్వారా ఉపాధి కల్పించే విధంగా యువతకు విరివిగా రుణాలను అందించాలన్నారు. సెప్టెంబర్ 22 నుండి నేటి వరకు వివిధ బ్యాంకర్లు అందించిన రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు కేటాయించిన 100 కోట్ల రుణ లక్ష్యాన్ని ఈనెల 20 వరకు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో రుణమేల, జాబ్ మేళా, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం అయ్యప్ప రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిజిటిఎంఎస్ఇ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మూర్తి, బ్యాంకర్లు పాల్గొన్నారు.




వైద్యం కోసం మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## సీఎం సహాయనిధితో పేదల వైద్యానికి ఎంతో దోహదం

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం)ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి గ్రామనికి చెందిన స్వామి అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకానికి దరఖాస్తు చేసుకోగ రూ. 2. 50లక్షల ఎల్ఓసి లెటర్ మంజూరైంది. మంజూరయిన ఎల్ ఓ సి లెటర్ ను శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు ఉరుకుంధు, వెంకటన్న, హనుమంతు, మధు నాయకి, ప్రభాకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూ వరులను ఆశీర్వదించిన సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) గద్వాల జోగులాంబ జిల్లా ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ నగర్ జిల్లా కోర్టు మాజీ అడిషనల్ జీపీ హర్షవర్ధన్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి , అడ్వకేట్ జికె రామచంద్రయ్య చారి, ఎం విజయ మనోహర్ రెడ్డి లు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి పట్టణంలో కళ్యాణ సాయి కార్డెన్ లో రామన్ పాడు మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ ఆంజనేయులు సాగర్ కుమారుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి పాల్గొన్నారు.

## ధరూర్ మండల యూత్ అధ్యక్షులుగా షమీర్ ముజాహిద్

ధరూర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉప్పేరు గ్రామానికి చెందిన షమీర్ ముజాహిద్ ఎన్నికయ్యారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రెండు నెలల క్రితం ఓటింగ్ నిర్వహించగా షమీర్ కు 432 ఓట్లు లభించాయి. ఈ మేరకు బుధవారం రాత్రి ఫలితాలు వెలువడ్డాయి. షమీర్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అంకితమై పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. జిల్లా పరిషత్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు ధరూర్ మండలం యూత్ అధ్యక్షులుగా పోటీ చేశారు. ఈ సందర్భంగా షమీర్ మాట్లాడుతూ...మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయాశక్తుల కృషి చేస్తానని అన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతయ్యను కలిసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన షమీర్ ముజాహిద్

# గడ్డం అరుణ్ మరణం తీరని లోటు




గడ్డం అరుణ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వై శ్రీధర్, భీమయ్య తదితరులు



గడ్డం అరుణ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎడ్ల కాడి సూర్యం తదితరులు

బుద్వేల్, డిసెంబరు 6 (ప్రభాత ఉదయం) : గడ్డం అరుణ్ మరణం దళిత జాతికి తీరని లోటని దళిత సంఘాల నాయకులు పి.జీవన్ దాస్ , కె.శంకర్ రావు, పలుగుచెరువు మహేశ్, ఎడ్లకాడి సూర్యం లు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బాబు జగ్జీవన్ రామ్ , బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్షుడు, దళిత నాయకుడు గడ్డం అరుణ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ, గడ్డం అరుణ్ ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడని, ఆయన చిన్న వయస్సులోనే మరణించాడని గుర్తు చేసుకున్నారు. రాజేంద్రనగర్ లో బాబు జగ్జీవన్రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడంలో గడ్డం అరుణ్ కృ షి ఎంతగానో ఉందన్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ం విగ్రహం ఏర్పాటు విషయంలోను ఆయన సేవలు మరువలేనివన్నారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్, దళిత సం ఘ నాయకులు పచ్చ నర్సింగ్ రావు, గొడుగు సంజీవ, మంగళారం శ్రీనివాస్, వీర్లపల్లి నవీన్, పచ్చ శ్రీనివాసులు, అప్పారెడ్డి గూడెం భీమయ్య తదితరులు ఉన్నారు.



నూతన జంటలను ఆశీర్వదిస్తున్న మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) గద్వాల నియోజకవర్గంలో పలు గ్రామాలలో, కర్ణాటక రాష్ట్రం రాయచూరు పట్టణంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో ధరూర్ మాజీ జెడ్పీటిసి, కాంగ్రెస్ నాయకులు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపులకుంట సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నేతలను సన్మానించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, గద్వాల నియోజకవర్గ, కేటిదొడ్డి, మల్దకల్, గట్టు మండలాల నూతన కార్యవర్గాలకు ఎన్నికైన నేతలను శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి ఘనంగా సన్మానించారు. రెండు నెలల క్రితం యూత్ కాంగ్రెస్ ఎన్నికలను ఆన్లైన్లో నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రాత్రి యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ ఫలితాలను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇందులో భాగంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చిట్టెం పురుషోత్తం రెడ్డి, కేటిదొడ్డి మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ తో పాటు ఆయా మండలాల అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. యూత్ కాంగ్రెస్ ద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.